# నేటి బాలలే రేపటి దేశ పౌరులు

2 లో




ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక **సూర్య**

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం, 21 నవంబర్ 2023 8 పేజీలు


# ప్రతి ఓటు అమూల్యమైనది

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్:**

శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో పోలింగ్ రోజున జిల్లాలోని అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని, ప్రతి ఓటు అమూల్యమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ పీపుల్ అవగాహన కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కుతో దేశ స్థితిగతులను మార్చవచ్చని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఓటు విలువైనదేనని, రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు చేసే ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా, నిర్భయంగా,నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకొని, సంక్షేమం, అభివృద్ధికి పాటు పడే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీన అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు




వినియోగించుకోవాలని,జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు,సెక్స్ వర్కర్లు, హెచ్.ఐ.వి.పాజిటివ్ బాధితులు ప్రతి ఒక్కరు ఓటు విలువపై అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజున ఖచ్చితంగా ఓటు వేయాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 003- బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 004- మంచిర్యాల నియోజకవర్గంలో (సహాయక పోలింగ్ కేంద్రాలతో కలుపుకొని) 289 మొత్తంగా 743 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం



జరిగిందని, పోలింగ్ రోజున ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఓటర్లు తాము ఓటు హక్కు వినియోగించుకోవడమే కాకుండా అర్హత గల వారు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదేనని, ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ రూరల్ రీ-కన్స్ట్రక్షన్స్, స్నేహ టి.ఐ. ప్రాజెక్టు ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

**-నిర్మల్ నియోజక వర్గం చెక్ పోస్ట్ తనిఖీ**

**-మంజూలాపూర్ కాలనీలో ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్20.సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రమైన నిర్మల్ నియోజక వర్గంలోని కొండాపూర్ చెక్ పోస్ట్‌ను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు.స్థానిక కొండాపూర్ సెయింట్ థామస్ స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను పరిశీలించి, దాదాపు అరగంట సేపు వాహనాలను దగ్గరుండి తనిఖీ చేశారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిష్టర్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎలాంటి మద్యం, నగదు, మాదక ద్రవ్యాలు సరఫరా కాకుండా చూడాలని విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. పటిష్ఠ ఎస్సీ కాలనీలో పంపిణీ చేస్తున్న ఓటరు స్లిప్పులను పరిశీలించి సంబంధిత బిఎల్ఓను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పులు త్వరగా పూర్తి చేయాలని, ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సి వి రాజు, ఏఈఓ., పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# నిషేధిత పదార్థాల రవాణా చట్టరీత్యా నేరము

**... సిహెచ్ సంపత్ కృష్ణ ఎక్సైజ్ సీఐ**

**ఖానాపూర్ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

నిషేధిత పదార్థాలు అమ్మడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ అన్నారు. వాహన యజమానులు ఎవరికి తమ వాహనమును ఇవ్వవద్దని, నిషేధిత పదార్థాలు ఏదైనా వాహనంపై రవాణా చేస్తే సంబంధిత వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని అన్నారు. సోమవారం రోజు నిర్వహించిన తనిఖీల్లో కడెం మండలంలోని లక్ష్మి సాగర్ తండా, కొత్త మద్దిపడగా, గంగాపూర్ లలో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తుల నుండి 20 లీటర్ల నిషేధిత గుడుంబా ను స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీకి డ్రమ్ములలో పులియపెట్టిన ఆరు వందల లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ స్టేషన్ ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్, సిబ్బంది నరేందర్, ముత్యం, సాయి, హరీష్ పాల్గొన్నారు.



# నిలిచిపోయిన మిషన్ భగీరథ నీరు

### ... ఎలక్షన్లలో అధికార పార్టీపై ప్రతికూల ప్రభావం




**ఖానాపూర్ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో మిషన్ భగీరథ పనులు జరుగుతుండడంతో, మిషన్ భగీరథ నీరు ప్రజలకు సరఫరా కావడం లేదు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ఆ నీటిపైనే ఆధారపడ్డ చాలా కుటుంబాలు నీటి కోసం చాలా కష్టాలు పడుతున్నారు. ఉదయం లేచి చాలా దూరంలో గల బోరు నుండి నీటిని తెచ్చుకుంటున్నారు. ఎలక్షన్ల టైంలో ఈ విధంగా చేయడంతో అధికార పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. గతంలో డ్రైనేజీ నిర్మాణం జరుగుతున్నప్పుడు, మున్సిపాలిటీ నీటి సరఫరా పైపులను తొలగించినారు. తొలగించిన నీటి పైపులను మళ్లీ యధావిధిగా అమర్చుతామని మున్సిపాలిటీ వారు హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు మున్సిపాలిటీ వారు తొలగించిన పైపులను అమర్చలేదు. ఖానాపూర్ పట్టణంలో చాలా కుటుంబాలు మున్సిపాలిటీ, మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడి ఉన్నాయి. వారం రోజుల నుండి నీరు లేక ప్రజలు సతమతమవుతున్నారు. మాటిమాటికి పైపులైన్లు వేయడం ఏమిటి, మాకు నీటిని నిలిపివేయడం ఏమిటి అని ప్రజలు ప్రభుత్వంపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. నీటి సమస్య వలన అధికార పార్టీకి ఎలక్షన్లలో ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. ప్రతి సంవత్సరం ఈ విధంగానే జరుగుతుండడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి తక్షణమే మున్సిపాలిటీ, మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీ నిర్మాణంలో విరిగిన పైపులను మునిసిపాలిటీ వారే సరిచేయాలని ప్రజలు అంటున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుంటే ఎలక్షన్లలో అధికార పార్టీకి బుద్ధి చెబుతామని అంటున్నారు.



## నేటి బాలలే రేపటి దేశ పౌరులు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్లో జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి సావిత్రి మాట్లాడుతూ బాలలే దేశ సంపద అని వారి హక్కులను వారికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పని ప్రదేశాలలో ఉండకూడదని వారి బాల్యం విద్యాలయాల్లో గడవాలని రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులను బాలలకు తెలియచేయాలనీ ఆ హక్కులకు ఆటంకం కలిగితే చైల్డ్ హెల్ప్ లైన్ నం.1098 కి కాల్ చేయాలని ,బాలలు ఆరోగ్యం,విద్య ఉన్నప్పుడే అన్ని రంగాల్లో చురుకుగా పోటీ పడగలరని అన్నారు, అనంతరం మహిళా సాధికారికత కేంద్రం డిఎంసీ శారద మాట్లాడుతూ విద్యార్థులు వారి హక్కులను తెలుసుకోవడం చాలా అవసరమని , బై స్టాండర్ ఇంటర్ వెన్షన్ , చైల్డ్ మ్యారేజ్, విద్య యొక్క ప్రాముఖ్యత,హెల్త్ & న్యూట్రిషన్ గురించి చెప్పడం జరిగింది, జెండర్ స్పెషలిస్ట్ రాణి మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో & జెండర్ డిస్క్రిమినేషన్, జెండర్ ఇక్వాలిటీ , పోక్సో యాక్ట్, సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి చెప్పారు,ఫైనాన్సియల్ లిటరసీ సాగర్ మాట్లాడుతూ ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు ఫైనాన్సియల్ స్కీమ్స్, సుకన్య సమృద్ధి యోజన స్కీం గురించి చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ సావిత్రి, డిహెచ్ఈడబ్ల్యూ స్టాఫ్, స్కూల్ టీచర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్ మాటలతో కాంగ్రెస్ కు దూరమవుతున్న హిందువులు

**ఖానాపూర్ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

మైనార్టీ డిక్లరేషన్‌కు నిధులు ఎక్కడినుండి తెస్తారు అని విలేఖరి అడిగిన ప్రశ్నకు ఆలయ భూములు అమ్మి మైనార్టీ డిక్లరేషన్ కు నిధులు సమీకరిస్తానని రేవంత్ రెడ్డి సమాధానం చెప్పడంతో మెజార్టీ హిందువుల మనోభావాలు దెబ్బతిన్నవి. కాంగ్రెస్ కు ఓటు వేయాలనుకున్న చాలామంది హిందువుల మనసులు గాయపడినవి. తద్వారా చాలామంది హిందువులు కాంగ్రెస్ కు దూరమైనారు. మైనార్టీ డిక్లరేషన్ కు హిందూ దేవాలయాల భూములు అమ్మడం ఏమిటని చాలామంది ధ్వజమెత్తినారు. మైనార్టీలకు గల వక్ఫ్ బోర్డు భూముల జోలికి పోకుండా, కేవలం ఆలయ భూముల జోలికి రావడంతో చాలామంది హిందువుల ఓట్లు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పడే అవకాశం ఉంది. నాయకులు మాటలు మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలని, ఏది పడితే అది మాట్లాడితే వారికే నష్టం వాటిల్లుతుందని విశ్లేషకులు అంటున్నారు. రేవంత్ రెడ్డి వలన కాంగ్రెస్ కు జరిగిన నష్టం పూడ్చాలంటే, రేవంత్ రెడ్డి హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేనెందుకు క్షమాపణ చెప్తాను అంటే మొదటికే మోసం వాటిల్లే ప్రమాదం ఉంది. నాయకులు మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తూనే ఉంటారు. నాయకుల వలన ప్రజల మనుగడకు ప్రమాదం ఏర్పడుతుందంటే ఆ నాయకుడితోపాటు ఆ నాయకుడికి సంబంధించిన పార్టీని సైతం పక్కకు పెడుతారు. గతంలో కేసీఆర్ హిందూగాళ్లు బొందు గాళ్లు అన్నందుకు హిందువులందరూ ఏకమై బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ని గెలిపించిన విషయం నాయకులు గుర్తించాలి. నోరు మంచిదైతే ఊరంతా మంచిదే అనే నానుడి అందరికీ తెలిసిందే కావున నాయకులు మాటలు మాట్లాడేటప్పుడు జాగ్రత్త వహించాలి. ప్రజల అభిమానమును చురగొనే విధంగా మాట్లాడాలని విశ్లేషకులు అంటున్నారు. ఆదివారం రోజు ఖానాపూర్ లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఎవరి మనసు నొప్పించకుండా, ఎవరిని తిట్టకుండా, ఎంత హుందాగా మాట్లాడిందో ప్రతి నాయకుడు కూడా అలాగే మాట్లాడాలని, ఎవరి మనోభావాలు దెబ్బతీయకుండా మాట్లాడవలసిన అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## అదమరిస్తే పెను ప్రమాదమే



**ఖానాపూర్ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని పదవ వార్డులో రోడ్డు మధ్యలో గల డ్రైనేజీ పై దిమ్మె సరిగా అమర్చకపోవడంతో అక్కడ రంధ్రం ఏర్పడింది. ఇందులో ఎవరైనా పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. గతంలో ఈ ప్రాంతంలో చాలాసార్లు ప్రమాదాలు జరిగినవి. రోడ్డు మధ్యలో ఉన్న డ్రైనేజీ పై దిమ్మెను పూర్తిగా తొలగించి, ఆ ప్రాంతమును మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రి వేళలో ఎవరైనా ఆదమరిసి వెళితే అందులో పడి గాయాల పాలయ్యే అవకాశం ఉంది. పదో వార్డ్ కౌన్సిలర్ తక్షణమే స్పందించి డ్రైనేజీ పై గల రంధ్రంను పూర్తిగా మూసి వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## తప్పులతడకగా ఓటర్ లిస్టు

**ఖానాపూర్ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని రెండవ వార్డు ఓటర్ లిస్టు తప్పులతడకగా ఉందని ప్రజలు వాపోతున్నారు. గతంలో పాత ఇంటి నెంబర్ల స్థానంలో కొత్త ఇంటి నెంబర్లను కేటాయించినారు. అయితే ఓటర్ లిస్టులో పాత ఇంటి నెంబర్ తో ఒక ఓటు, కొత్త ఇంటి నెంబర్ తో మరో ఓటు ఒకే వ్యక్తి పేరు మీద నమోదయింది. కొంతమంది చనిపోయిన వారి పేర్లు కూడా ఓటర్ లిస్టులో ఉన్నవి. ఒక వ్యక్తి పేరు రెండు సార్లు నమోదు కావడం, చనిపోయిన వారి పేర్లు ఉండడం చూస్తుంటే ఓటర్ లిస్టు మొత్తం అస్తవ్యస్తంగా ఉంది అనే విషయం అర్థం అవుతుంది. ఒక రెండో వార్డ్ లోనే కాక మిగతా వార్డులలో కూడా శ్రద్ధ పెట్టి వెతికితే కొంతమంది పేర్లు రెండుసార్లు నమోదైన విషయం బయటకు వస్తుంది. చనిపోయిన వారి పేర్లు కూడా చాలానే ఉంటాయి. సంబంధిత అధికారులు స్పందించి తప్పులతడకగా ఉన్న ఓటర్ లిస్టును సరిచేసి, దొంగ ఓట్లకు అవకాశం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## బస్సులో మర్చిపోయిన బంగారం బాధితులకు అప్పగించిన. ఆర్టీసీ సిబ్బంది

### -డ్రైవర్ ముజినోద్దీన్. కండక్టర్ విట్టల్

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

బస్సులో బాధితుడు పోగొట్టుకున్న నగదును అప్పగించిన ఆదిలాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ముజినోద్దీన్, కండక్టర్ కె.విట్టల్, లక్షెటిపేట .బస్టాండ్ ట్రాఫిక్ గైడ్ రవీందర్,నిజాయితీని చాటుకున్నారు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం కరీంనగర్ బస్టాండ్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కరీంనగర్ లో ఎక్కిన లక్షెటిపేట.సాదిక్ కుటుంబ సభ్యులు బస్సు ఎక్కారూ లక్షట్ పేట బస్టాండ్‌కు బస్సు చేరుకోగానే దిగి వెళ్లిపోయారూ. వారు అందులో హ్యాండ్ బ్యాగ్ మరచి పోయి వెళ్లారు. వారు ఇంటి కి వెళ్లినక చూస్తే హ్యాండ్ బ్యాగ్ లేదు అని చూసుకొని లక్షెట్టిపేట బస్టాండ్ లో గా విధులు ట్రాఫిక్ గయిడ్ గా నిర్వహిస్తున్న .రవీందర్ కు బాధితులు గోడు చెప్పుకోగా తను చాకచక్యంగా కండాక్టర్ కు ఫోన్ చేయగా బస్ లో హ్యాండ్ బ్యాగ్ మరిచి పోయారు చూడమని చెప్పరు. బస్సు లో వెతికిన కండక్టర్ బ్యాగ్ ఉందని చెప్పగా బాధితులు ఊపిరి పీల్చుకున్నారు.ఆ హ్యాండ్ బ్యాగ్ లో సుమారు 5 తులాల బంగారం ఉండడం విశేషం. అ బంగారు ఆభరణాలు బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించి తమ నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ సిబ్బందిని బాధిత కుటుంబాన్ని ఘనంగా సన్మానించారు, అలాగే రవీందర్ మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సుఖము, సురక్షితం మరియు ప్రయాణికుల విలువైన లగేజిని మరింత భద్రంగా చేరుస్తాం తెలిపారుఈ కార్యక్రమంలో. ట్రాఫిక్ గైడ్ ఉత్కూర్ చౌరస్తా మోహన్ ను కూడా పలువురు అభినదించి సన్మానించారు.



సూర్య



## ఎమ్మెల్యే బాల్క సుమన్ గెలవాలని పార్టీ అభిమానులు ప్రత్యేక పూజలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ లోని పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఎన్నికల ప్రచారంలో జోష్ గా ముందుకు దూసుకు వెళ్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 13వ వార్డులోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శ్రీ కోదండ రామాలయంలో ఎమ్మెల్యే బాల్క సుమన్ గోత్రనామాల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని కొనసాగించారు. పట్టణంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారాన్ని బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో కలియ తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టోను కరపత్రాల రూపంలో ప్రజలకు అందిస్తూ, ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. 13వ వార్డు ఎన్నికల ప్రచారంలో కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యురాలు జక్కినబోయిన మంజుల- కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ ఆసాల రాజన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంది మహేందర్ బాబు, జాడి సతీష్, బొంకురి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ లో కాంగ్రెస్ బిజెపి చేసిందేమిటి..?

**-అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం**

**- ప్రజలు ఆలోచించి ఓటేయాలి**

**-మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**



**సారంగాపూర్ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గ ప్రజలు తనను మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి కొనసాగిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని సోనాపూర్ తండా .గోపాలపేటతండా.రాజరాజేశ్వర తండాగోపాల్ పేట్.సాయి నగర్ తండా.మహావీర్ తండా. దుర్గా నగర్.సేవాదాస్ నగర్.హనుమాన్ తండా.లక్ష్మీ నగర్. బోరింగ్ తండ.నాగాపూర్.చర్చి తండా. రవీందర్నగర్.దేవితండా.అడెల్లి తండా.దేవీనగర్ తండా.ఐకేరెడ్డి కాలనీ అడెల్లి తో పాటు పలు గ్రామాలలో . జోరుగా బీఆర్ఎస్ఎన్నికల.ప్రచారంనిర్వహించారు. గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వస్పందన లభిస్తున్నది. కారు గుర్తుకే ఓటేసి మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలుస్తామని ప్రజలు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో పాలించిన కాంగ్రెస్ అభివృద్ధి చేసిందేమీ లేదని, బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు గుర్తుకువస్తారన్నారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మల్ జిల్లా కేంద్రమైంది. మెడికల్ కాలేజ్ ఏర్పడింది, అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. బీజేపీ అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి 2009 నుంచి 2014 వరకు అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఉండే అప్పుడు నిర్మల్ ను కొంచమైనా అభివృద్ధి చేసిండా, ఏనాడైనా ప్రజలకు కనిపించిండా అని ప్రశ్నించారు. నిర్మల్ లో ఇంజనీరింగ్ కాలేజ్ ను హైదరాబాద్ కు తరలించి అమ్ముకున్నాడు. ఆ పైసలతో నిర్మల్ లీడర్లను కొన్నడు. ఇప్పుడు ఓటర్లను కూడా కొనాలని చూస్తుండు ఎవరి వల్ల నిర్మల్ కు మంచి జరుగుతుందో ఎవరు మీకు అందుబాటులో ఉంటారో ఆలోచించి ఓటేయాలి అని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ మురళీధర్ రెడ్డి, ఎంపీపీ మహిపాల్ రెడ్డి పార్టీ కన్వీనర్ మాధవరావు అడెల్లి పోచమ్మ చైర్మన్ ఐటీ చందు ఏఎంసీ చైర్పర్సన్ ఆశ్రిత శ్రీనివాస్ రెడ్డి మాజీ చైర్మన్ రాజ్ మహమ్మద్, సొసైటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ వైస్ ఎంపీపీ రాధ భూమేష్. రాజ్ మహమ్మద్ శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పలువురు సర్పంచులు, ఎంపీటీసీ, టీఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాపనపల్లి ,సిర్వంచ అంతర్రాష్ట్ర బ్రిడ్జ్ వద్ద ఆకస్మిక వాహన తనిఖీలు





**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన రామగుండము కమీషనర్ రేట్ పరిదిలోని మంచిర్యాల జిల్లా, జైపూర్ సబ్ డివిషన్, చెన్నూర్ రూరల్ సర్కిల్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోని అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్ద చెన్నూర్ రూరల్ సీఐ విద్యా సాగర్ ఆధ్వర్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో అసాంఘిక కా ర్య క ల పా ల క ు తావివ్వకుండా ముందస్తూ చర్యలలో సిర్వంచ నుండి అంతర్రాష్ట్ర బ్రిడ్జ్ మీదుగా రాకపోకలను సాగిస్తున్న వాహనలను, చెన్నూర్ ప్రాంతం నుండి వస్తున్న వాహనలను నిలిపి, అనుమానితులను ప్రశ్నించారు. వాహనాలను పోలీసు అధికారుల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించడం జరిగింది. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. మంచిర్యాల జోన్ చెక్ పోస్ట్లలో సాయుధ బలగాలతో కూడిన పహారాతో పకడ్బందీగా చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను రాకుండా వివిధ శాఖల సమన్వయంతో పర్యవేక్షణలో చెక్ పోస్ట్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే అక్కడి సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది.



## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

**-మండలాధ్యక్షుడు అజయ్ కుమార్**

**వాంకిడి ( నవంబర్ 20) సూర్య మేజర్ న్యూస్:**

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు. వాంకిడి జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఖనర్గాం.దుబ్బగూడ. ఖమాన గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని ఆశీర్వదించి. ఎమ్మెల్యే గా భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల్లో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏఎంసీ ఛైర్మన్ పెంటు. వాంకిడి సర్పంచ్ బండే తుకారాం. ఖమాన ఎంపీటీసీ ప్రవీన్ కుమార్. చిచ్ పల్లి సర్పంచ్ జంగు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## గడపగడపకు బిజెపి ప్రచారం నిర్వహించిన అమురాజుల శ్రీదేవి

**బెల్లంపల్లి నవంబర్ 20 సూర్యా మేజర్ న్యూస్**

బిజెపి బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం నెన్నెలలో బెల్లంపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అమురాజుల శ్రీదేవి నాయకులు మరియు కార్యకర్తలు గడపగడప ప్రచారం ముమ్మరంగా సాగించాడు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్నాం అభివృద్ధిని చూసి తమకు ఓటు వేయాలని మహిళలను గౌరవించే నరేంద్ర మోడీ 33% రిజర్వేషన్ మహిళలకు కల్పించారు అదే కోటకింద నన్ను బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి తమ చిత్తశుద్ధిని చాటుకున్న బిజెపి నాయకులకు, మనమందరం రుణపడి ఉండాలని. బీఆర్ఎస్. ప్రభుత్వం అటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని దుర్గం చిన్నయ్య ఆస్తులు సంపాదించడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు అన్నారు. ప్రతి మండలానికి నేను అభివృద్ధి చేసి చూపిస్తానని, ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం చూడాలని ఇదివరకు నేను ఎమ్మెల్యేగా పనిచేశానని గంగా వాటర్. తెచ్చిన ఘనత తనదేనని. ఇప్పుడు దానిని రాకుండా హైదరాబాదుకు తరలిస్తున్నారని మనకు మురికి నీరు తాగిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# శిక్షణతో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సులభతరం





## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్:**

సార్వత్రిక ఎన్నికలు-2023లో భాగంగా అధికారులకు అందిస్తున్న శిక్షణ ద్వారా ఎన్నికల నిర్వహణ సులభతరం అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు అందించనున్న శిక్షణ తరగతుల ఏర్పాట్లను 004-మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల నియోజకవర్గాలకు జరుగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రత్యేక బృందాలను నియమించడంతో పాటు ఎన్నికల విధులు కేటాయించబడిన నోడల్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు, సిబ్బందికి వారు నిర్వర్తించవలసిన విధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు చేపట్టే చర్యలు సులభతరం అవుతాయని అన్నారు. ఈ నెల 30న జరుగనున్న పోలింగ్లో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అత్యవసర సేవలు అందిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రైల్వే, విద్యుత్ (ఎన్.పి.డి.సి.ఎల్.), ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా, భారత ఆహార సంస్థ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆలిండియా రేడియో, పౌర సరఫరాలు, బి.ఎస్.ఎన్.ఎల్., అగ్నిమాపక శాఖల సిబ్బంది, ఎన్నికల దృష్ట్యా విధులు కేటాయించబడి విధులు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన పోలింగ్ అథారిటీ పాస్లు పొందనున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్ కొరకు ఈ నెల 21, 22 తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫెసిలిటేషన్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సిఐటియు పోరాట ఫలితంగానే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాల విడుదల

## -ఎస్ సి కె ఎస్-సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు: దూలం శ్రీనివాస్, బి. మధు

**రామకృష్ణాపూర్,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) దశలవారీగా చేసిన ఆందోళన, పోరాటాల ఫలితంగా భూపాలపల్లి, రామగుండం 1, 2, 3, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 2018 నుండి పెండింగ్ లో ఉన్న సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలను సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ శ్రీహరిపచౌరి గోదావరిఖనిలోని సీఎంపిఎఫ్ కార్యాలయంలో నేడు విడుదల చేసినట్లు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి. మధులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాల నుండి కట్ అవుతున్న సీఎంపిఎఫ్ డబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన సీఎం పిఎఫ్ పాస్ పుస్తకాలను అప్డేట్ అయ్యి సీఎం పిఎఫ్ గోదావరిఖని కార్యాలయంలో రెడీగా ఉన్నాయని, వాటిని తీసుకొని వెళ్లి కాంట్రాక్టు కార్మికులకు అందించాలని సీఎం పిఎఫ్ కమిషనర్ అన్ని ఏరియాల సింగరేణి అధికారులను ఆదేశించారు. పాస్ పుస్తకాలను అప్డేట్ చేసి విడుదల చేసిన సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ శ్రీహరిప చౌరి కి, గోదావరిఖని కార్యాలయ ఇతర అధికారులకు మరియు సిబ్బంది అందరికీ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం( సిఐటియు) ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తుంది. సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ విడుదల చేసిన సీఎం పిఎఫ్ పాస్ పుస్తకాలను తక్షణం సింగరేణి అధికారులు కాంట్రాక్టు కార్మికులకు అందించాలని సిఐటియుగా కోరుచున్నాము. 2018 నుండి పెండింగ్ లో ఉన్న సీఎం పిఎఫ్ పాస్ పుస్తకాల కోసం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు దశలవారీగా చేసిన ఆందోళన, పోరాటాల ఫలితంగానే ఈరోజు పాసుపుస్తకాలు విడుదలయ్యాయి. పెండింగ్ పాస్ పుస్తకాలు విడుదల చేయాలని 2022 మార్చి నుండి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు నిరంతరంగా పోరాటాలు నిర్వహించింది. ఇటు సింగరేణి జిఎం కార్యాలయాల వద్ద, అటు గోదావరిఖనిలోని సీఎం పిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నాలు, నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. 2023 ఏప్రిల్ 28వ తేదీన సీఎం పీఎఫ్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష, ధర్నా నిర్వహించడం జరిగింది. అన్ని ఏరియాలలో 2022 జులై నెలలో సింగరేణి జిఎం కార్యాలయాల వద్ద ధర్నాలు, నిరాహార దీక్షలు చేయడం జరిగింది. అలాగే ఏప్రిల్ 28వ తేదీన సీఎం పీఎఫ్ అధికారులు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయించుకునేందుకు 2023 మే 11వ తేదీన, జూన్ 26న ఆగస్టు 30న, సెప్టెంబర్ 26న, అక్టోబర్ 31న సీఎం పిఎఫ్ అధికారులను కలిసి వినతి పత్రాలు అందించి పాస్ పుస్తకాలు ఇచ్చేంతవరకు నిరంతరం వెంటపడడం జరిగింది. హైదరాబాదులో సహితం సీఎం పిఎఫ్ అధికారులను కలిసి వినతి పత్రాలు అందించారు. ధన్బాద్ లో ఉన్న సీఎం పీఎఫ్ కమిషనర్ కి వినతి పత్రాలు అందించడం జరిగింది. వివి స్టేట్మెంట్ పంపడంలో సింగరేణి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, పెండింగ్ వివరాలను పంపించాలని సెప్టెంబర్ 29న అన్ని జిఎంలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అక్టోబర్ 3న సింగరేణి డైరెక్టర్ పా జిఎం (వెల్ఫేర్) లను కలిసి సమస్యను వివరించి ,వివి స్టేట్మెంట్స్ పంపించాలని కోరడం జరిగింది .సీఎం పీఎఫ్ ట్రస్ట్ మెంబర్గా సిఐటియు నాయకుడు డిడి రామానందం ధన్బాద్ లోని సీఎం పిఎఫ్ కమిషనర్ గోదావరిఖనిలో ఉన్న సీఎం పీఎఫ్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది. ఈ కృషి ఫలితంగానే నేడు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పీఎఫ్ పాసుపుస్తకాలు విడుదలైనాయి. కాబట్టి కార్మికులందరూ కూడా కాంట్రాక్టు కార్మిక సంఘంగా (సిఐటియు) చేసే పోరాటాలను అర్థం చేసుకొని, సమస్యల పైన, వాటి పరిష్కారాల కొరకు నిరంతరం పోరాటాల వైపు రావాలని అప్పుడే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రావలసిన హక్కులు గాని, వేతనాలు గాని వస్తాయని దానికోసం అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు ఐక్య పోరాటాల వైపు రావాలని ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) గా పిలుపునివ్వడం జరిగింది.

# బిజెపి నీ గెలిపిస్తే వడ్లను కొనుగోలు కేంద్రాల్లో కట్టింగ్ లేకుండా కొంటాం

## .. వడ్లు ఒక కిలో కూడా కట్ చేయకుండా కొంటమని రైతులకు బాండ్ పేపర్ విడుదల ...ఎమ్మెల్యే అభ్యర్థి . ఎర్రబెల్లి రఘునాథ్

**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్**

బీజేపీని గెలిపిస్తే వడ్లను కొనుగోలు కేంద్రాల్లో కటింగ్ లేకుండా కొంటామని, కొన్నావెంటనే రైతులకు రసీదులు అందజేస్తామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి రఘునాథ్. పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీని అధికారం ఇస్తే దేశంలో ఎక్కడ లేనివిదంగా వరికి కనీస మద్దతు ధర రూ. 3100 ఇస్తామన్నారు. బారస పాలనలో ఒక్కో వడ్ల బస్తాకు 4 నుండి 10 కిలోల వరకు వడ్లు కట్ చేస్తున్నారని మండిపడ్డారు. గూడెం లిఫ్ట్ ద్వారా దండేపల్లి, హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామన్నారు. అనంతరం వడ్లు ఒక కిలో కూడా కట్ చేయకుండా కొంటామని రైతులకు బాండు పేపర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరిగోపాల్ రావు. మండల అధ్యక్షులు బొప్పు కిషన్, జగన్మోహన్ రెడ్డి, వేముల మధు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం, 21 నవంబర్ 2023

# రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్:** శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 3 నియోజకవర్గాలకు పోటీ చేయు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పోలీసు పరిశీలకులు ఆర్. ఇలంగో తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 30న పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, వయోవృద్ధుల కొరకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు 003-బెల్లంపల్లి నియోజకవర్గంలో 152, 003-చెన్నూర్ నియోజకవర్గంలో 40, 004-మంచిర్యాల నియోజకవర్గంలో 138 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, రెండు రోజులలో ప్రక్రియ పూర్తి చేసి హోమ్ ఓటింగ్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం శాసనసభ అభ్యర్థి అత్యధికంగా 40 లక్షల రూపాయలు వరకు ఖర్చు చేయవచ్చని, అంతకు మించి చేయరాదని, ఎన్నికల ప్రచారం సందర్భంగా సభలు, సమావేశాలకు వినియోగించే సామాగ్రి, ప్రచారం కొరకు ఉపయోగించే కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, స్టిక్కర్లు, ప్రకటనలు, సోషల్ మీడియాతో కలిపి ఇతరత్రా అన్ని రకాల ప్రచార సాధనాలకు రేట్ చార్ట్ రూపొందించడం జరిగిందని, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు ఈ రేట్ చార్ట్ ప్రకారం లెక్కించడం జరుగుతుందని తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలపై ముద్రించే వారు / ఏజెన్సీ వివరాలు ఖచ్చితంగా ముద్రించాలని, ర్యాలీలు, సభలు, సమావేశాలు, ప్రకటనల కొరకు తప్పనిసరిగా సంబంధిత నోడల్ అధికారుల నుండి అనుమతులు పొందాలని, లేని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 004- మంచిర్యాల నియోజకవర్గంలో (సహాయక పోలింగ్ కేంద్రాలతో కలుపుకొని) 289 మొత్తంగా 743 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటరు జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అందించడం జరిగిందని, ఈ నెల 24, 25, 26 తేదీలలో అత్యవసర సేవల నిమిత్తం జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో నియమించిన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, పరిశీలకులు, వీడియో సర్వేయలెన్స్ బృందాలు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 7 గం.ల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజుకు 72 గంటల ముందు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 4 గం?లకు సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్ల సంబంధిత సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు నస్పూర్ సి సింగరేణి అతిథి గృహంలో ఉదయం 10గం౹౹ల నుండి 11 గం౹౹ల వరకు అందుబాటులో ఉంటారని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు సమస్యల పరిష్కారం, దరఖాస్తులు, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా పోలీసు పరిశీలకులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో బూత్ ఏజెన్సీలు ఏర్పాటుతో పాటు వల్రి లిస్ట్ ఉన్న పోలింగ్ కేంద్రాలలో రాజకీయ పార్టీల అభ్యర్థనల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ కొరకు అదనపు రక్షణ ఏర్పాట్లు చేస్తామని, ఎన్నికల నిర్వహణలో సమస్యల పరిష్కారం, ఫిర్యాదుల కొరకు సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు జైపూర్ మండలంలోని ఎస్.టి.పి.పి. అతిథి గృహంలో అందుబాటులో ఉంటానని, వివరాలకు మొబైల్ నం. 8143694203లో సంప్రదించాలని, ఎన్నికల శాంతి భద్రతలకు సంబంధించి ఫిర్యాదుల కొరకు వాట్సాప్ నం. 9497997900లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## బిజెపి కార్యాలయంలో ఎలక్షన్ మేనిఫెస్టో విడుదల

**ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్** కొమురం భీం ఆసిఫాబాద్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి అరుముల్ల పోశం, తెలంగాణ బీజేపీ ఎలక్షన్ మేనిఫెస్టో విడుదలచేసారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ధిమా వక్తం చేశారు రైతులకు వారి ధన్యంకు మద్దతు ధర 3100, ఆడపిల్ల పుడితే 21 సంవత్సరాలనాటికి రూపాయలు రెండు లక్షలు అధిస్తామని , మహిళలకు రాష్ట్రంలో ఒక్క పర్సెంట్ తోటి రుణాలు అందిస్తామని, రాష్ట్రంలోని పన్నెండు లక్షల గాస్ కనేక్షన్లకు 4సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు, ఇంటర్ ఇడియట్ అపై చదువుకునే విద్యార్థినులకు లాప్టాప్ లు ఎలక్ట్రిక్ స్కూటీలు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు, తెలంగాణలో డీజిల్ కు పెట్రోల్ కు 15 రూపాయలు తగ్గిస్తామని అన్నారు దీనివలన రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని వస్తువులపై రేట్లు తగ్గుతాయని మధ్యతరగతి జనాలకు అందుబాటులో వస్తుందని అన్నారు జిల్లా లోని రెండు నియోజకవర్గాలలో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణకుమారి జిల్లా ప్రధాన కార్యదర్శి చెర్ల మురళీధర్ తాలూకా ప్రబారి వెంకట రమణ పార్లమెంట్ కోకన్వీనర్ కొలిపాక కిరణ్ తాలూకా కన్వీనర్ సొల్లు లక్ష్మి జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రేవూరి నరసింహారెడ్డి విస్తారక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




---

## శాసన సభ ఎన్నికలకు సంబంధించి మైక్రో అబ్జర్వర్స్ ప్రక్రియ పూర్తి

### -జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్** శాసన సభ ఎన్నికలకు సంబంధించి మైక్రో అబ్జర్వర్స్ ప్రక్రియ పూర్తి చేయడమైనదని జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం సాధారణ పరిశీలకులు రవి రంజన్ కుమార్ విక్రమ్, కే. గోపాల కృష్ణ , అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ల సమక్షం లో జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మైక్రో అబ్జర్వర్స్ రాండమైజేషన్ నిర్వహించడం జరిగింది. ప్రక్రియ పూర్తి చేసి స్క్రీన్ ద్వారా చూపించారు. జిల్లాలో మూడు నియోజక వర్గాలు నిర్మల్ -47, ముదోల్ -50, ఖానాపూర్ - 58 నియోజక వర్గాలపరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్స్ ను (యాదృచ్ఛికరణ) ద్వారా మొత్తం 155 మైక్రో అబ్జర్వర్స్ ను కేటాయించడం జరిగిందని,వీరికి త్వరలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ. రవీందర్, ఈడీఎం నదీమ్, ఎన్ఐసీ ఇంజనీర్స్ మణికంత, మీర్జా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



---

## రోడ్ షో లో బిజెపి బిఆర్ఎస్ మధ్య ఘర్షణ

- -2 గంటలు ట్రాపిక్ జామ్
- -చెదరగొట్టిన పోలీసు బలగాలు
- -శాంతి యుతంగా రోడ్ షో, ర్యాలీలు నిర్వహించాలి
- -సిఐ సాదిక్ పాషా

**కౌటాల నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సోమవారం వార సంత లో భారతీయ జనతా పార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానుల మరియు ప్రజల జన సందోహం మధ్య కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం రసవత్తరంగా పలు ఘర్షణల మధ్య జరిగింది. మండల కేంద్రంలో బిఆర్ఎస్, బీజేపీ రోడ్షో షో లో తోపులాటను స్థానిక సిఐ షాదిక్ పాషా, కౌటాల, చింతల మానేపల్లి, బెజ్జూర్ మండలాల ఎస్ఐ లు పోలీసు బలగాలతో ఇరు వర్గాల వారిని చెదర గొట్టే సరికి సద్దు మనిగింది. ఎన్నికల ప్రచారాలను శాంతి యుతంగా, ఎన్నికల నియమ నిభందనలు తప్పకుండా పాటించాలని ఇరు వర్గాల నాయకులకు తెలిపారు. ఎన్నికలు ఈ నెల 30 న జరగవలసి ఉండడంతో సోమవారం వార సంత కావడం చుట్టూ ప్రక్కల ప్రజలు అధిక సంఖ్యలో రావడం, ప్రధాన పార్టీలు రోడ్ షో లు నిర్వహించడంతో మండల కేంద్రంలో దాదాపు 2 గంటల పాటు ప్రధాన రోడ్డు మార్గం ట్రాపిక్ జామ్ కావడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలిగింది. ప్రయాణ ప్రాంగణం లో ఆర్టీసీ బస్సులకు సైతం స్థలం లేకుండా పోయింది.



# కాంగ్రెస్ మాటలు వట్టుకొని మార్మానం పోతే

**-50 ఏళ్లు ఏం చేయలేదు, పేదసాదలను పట్టించుకోలేదు... -కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే కటిక చీకటే కాదు బతుకులు బుగ్గిపాలు.**

**-రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:**

మందిమాటలు వట్టుకొని మార్మానం పోతే.. మళ్లచ్చే వరకు ఇల్లుకాలిపోయినట్లుంటది కాంగ్రెసోళ్ళ మాటలు నమ్మితే అనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం పాలకుర్తి మండలం కొత్తపల్లి, రామరావుపల్లి గ్రామాల్లో ప్రజా అంకిత ఆశీర్వాద యాత్ర లో భాగంగా జరిగిన కార్యక్రమంలో చందర్ పాల్గొని మాట్లాడారు. మాట్లాడుడు మస్త్ మాట్లాడుతరు, 50 ఏళ్లు ఉన్న నాడు ఏం చేయలేదు.. పేదసాదలను పట్టించుకోలేదు ఇప్పుడు వచ్చి ఏమో చేస్తామని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని అన్నారు. మంచీ చెడు మీరు ఆలోచన చేయాలి, తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టింది ఎవరు? తెలంగాణ సాధించునోడు ఎవడు? ప్రతి ఇంట్ల మంచినీళ్లు తెచ్చినోడు ఎవడు? 24గంటల కరెంటు తెచ్చినోడు ఎవడు? ఇవన్నీ అయ్యాక మేం వస్తామని బయలుదేరారు కాంగ్రెసోళ్లు అని అన్నారు. కాంగ్రెస్ కు నమ్మి ఓటేస్తే కటిక చీకటే... కాంగ్రెస్ నమ్మితే మన బతుకులు బుగ్గిపాలు... 55 ఏళ్లు కాంగ్రెస్ అధికారం ఇస్తే మన జీవితాలను రోడ్డుపై పడేసీ మనకు కష్టాలు మిగిల్చిన రోజులను గుర్తు చేసుకోవాలని అన్నారు. మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అని, ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించడంతోపాటు కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని చందర్ కోరారు. రామగుండం నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండేందుకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, హైదరాబాదు లాంటి కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందే వైద్య సేవలు ఇక్కడ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆడబిడ్డలంతా ఆరోగ్యంగా ఉండేలా 6నెలల కొకసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ మెడికల్ కళాశాలలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తున్నారని, తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ పార్టీ ఎే ం ని ెఎ. స్ోట ముఖ్యమంత్రి కేసీఆర్ ర ా పో ం ది చా ర ని అన్నారు. రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కేసిఆర్ రూ.5 లక్షల బీమా, తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంపు, సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు, అర్హులైన లబ్ధిదారులకు రూ.400 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.15 లక్షలకు పెంపు కొత్త ప్రభుత్వంలో జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ సమాజం బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనను గెలిపించుకోవాలని చందర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కౌశిక హరి లత, సర్పంచ్ లు మల్లెత్తుల శ్రీనివాస్, శేర్ల లక్ష్మిపతి, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, ఎంపీటీసీ సభ్యులు సంతపురి ప్రియంకా, గోపు అయిలయ్య యాదవ్, మండలాధ్యాక్షులు ఇంజపురి నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లం రాజయ్య, చింతకింది సత్యనారాయణ, కొప్పు రాజేషం, మధన్ మోహన్ రావు, తోట నారాయణ, శ్రీకాంత్, గాజుల ప్రసాద్, కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.





## కౌశిక్ రెడ్డి గెలుపుకై వీధుల్లో విస్తృత ప్రచారం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం 16వ వార్డులో టిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మామిండ్ల వాడ లోని గ్యాస్ గోదాం ఏరియాలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను 16 వార్డు కౌన్సిలర్ మారేపల్లి సుశీల కార్యకర్తలతో కలిసి ప్రచార%శీ% నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ సైతం పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అభివృద్ధి కోసం పాడి కౌశిక్ రెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, పిల్లి సమ్మయ్య, సత్యనారాయణ రెడ్డి, శంకర్, ఉస్మాన్, నవ్య, అఖిల, విజయ, ప్రసాద్, టిప్పు, శారదా తదితరులు పాల్గొన్నారు.

ం సిర్సపల్లిలో.....

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న అనేక కార్యక్రమాలను వారికి వివరించారు. హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసిఆర్ ను చేసి తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకోవాలని, దానికి ప్రజలు సహకరించాలని కొండల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. రామారావు, ఉప సర్పంచ్ వెంకట్రావు, వార్డ్ మెంబర్ మురళి, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్, లింగారెడ్డి, రాఘవరావు, రిసోర్ట్స్ పర్సన్ బిక్షపతి, నగనూరి సంపత్, గండు సాయి, గొల్ల చిరంజీవి, కొమురయ్య, కార్తీక్ రావు, శ్రీనివాస్, పలువురు గ్రామ శాఖ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రషీద్ పాషా

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన ఎండి రషీద్ పాషా మైనార్టీ సెల్అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. నా ఎన్నికకు సహకరించిన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు, మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎలక్షన్లో తమ వంతు సహకారాలు అందిస్తానని తెలిపారు.

## బి ఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం..

**సూర్య ఇల్లందకుంట::**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు హుజరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటి ఇంటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై కరపత్రం ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట సొసైటీ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి బిఆర్ఎస్ నాయకులు కనుమల గణపతి దంసాని కుమార్ పోడేటి రామస్వామి రామ్ స్వరణ్ రెడ్డి రావుల ఎల్లయ్య పోడేటి వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహిళల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టోను రూపొందించిన ముఖ్యమంత్రి కేసీఆర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీరేణుక మాత మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పెరుమడ్ల మానస, ప్రధాన కార్యదర్శి కొత్తూరి కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలు బొమ్మ పద్మ, సహాయ కార్యదర్శి కాసారపు రాధిక, సభ్యులు పెరుమడ్ల సుజాత, పెరుమడ్ల అనిత, పెరుమడ్ల లత తోపాటు వంద మంది సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్ కార్యాలయంలో కలిసి మద్దతు ప్రకటిస్తూ బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు అమలు చేస్తుందని వచ్చే నూతన ప్రభుత్వంలో కూడ మహిళల కోసం అనేక కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగిందని అందులో ముఖ్యంగా వంట గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే అందించాలని కేసీఆర్ నిర్ణయించారని, ప్రతి మహిళకు మూడు వేల రూపాయలు ప్రతి నెల వచ్చే విధంగా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఆరు కిలోల సన్న బియ్యం కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే అమలు చేయడం జరుగుతుందని గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి, ఇలా కేసీఆర్ ఏ పథకం తీసుకున్న మహిళలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్నారని అందుకే మహిళలు ఈప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారు మహిళలు అదేవిధంగా రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలనే కోరుకుంటున్నారని వారు అన్నారు.

## కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డిసెంబర్ 3న ఎస్సారార్ కళాశాలలో కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజక వర్గాల అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు సిద్ధం చేసిన ఎస్సారార్ కళాశాలలో పకడ్బంది ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్ సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ, పిజీ కళాశాలలో డిసెంబర్ 3న నిర్వహించనున్న అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్, సాధారణ పరిశీలకులు డాః సి.ఆర్. ప్రసన్న లు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో కౌంటింగ్ కేంద్రం కొరకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన పరిశీలకులు సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు కౌ%శీ%టింగ్ కేంద్రంలోనికి ప్రవేశించడానికి ప్రతి నియోజక వర్గం వారిగా వేరు వేరు ప్రవేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌ%శీ%టింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బంది అందరికి ఫొటో గుర్తింపు కార్డులు ఉండేలా చూడాలని సూచించారు. కౌ%శీ%టింగ్ పూర్తిచేసుకున్న ఈవియంలను కళాశాలలో ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూంకు తరలించి క్రమసంఖ్య ప్రకారం నిలువ చేసేలా చూడాలని తెలిపారు. కళాశాలలో టాయిలెట్, మంచినీరు వంటి కనీస మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలని, విద్యుత్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాలలో నియోజక వర్గం వారిగా చేపట్టిన ఏర్పాట్లను గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలకులకు మ్యాప్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి, చొప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, కే. మహేశ్వర్, కళాశాల ప్రిన్సిపల్, రామకృష్ణ,ఇతర అధికారులు పాల్గోన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది

**- కాంగ్రెస్ గూండాల నుండి రక్షణ కల్పించాలి**

**- చొప్పదండి ఏంఎల్ఏ సుంకె రవిశంకర్**

**సూర్య బోయినపల్లి**



నాకు ప్రాణహాని ఉంది...కాంగ్రెస్ గూండాల నుండి రక్షణ కల్పించాలను చొప్పదండి ఏంఎల్ఏ సుంకె ం ్ వి శ ్ ం క ్ ం పేర్కొన్నారు. బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవిశంకర్ మాట్లాడుతూ పోలీసుల తీరు చాలా బాధాకరం..నాకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వీడియోలు తీస్తున్నారనీ అన్నారు.నాపై హత్యాయత్నానికి ప్రయత్నంచడం నియోజకవర్గం లో ఇది రెండో సారి అని అన్నారు. నీలోజిపల్లి గ్రామంలో నాపై దాడికి ప్రయత్నిస్తే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాపాడారని అన్నారు.ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది?అని ప్రశ్నించారుప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ అన్నారు.బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్ ను కూడా నిన్న రాత్రి కాంగ్రెస్ నాయకులు వెంటాడారనీ.. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారనీ అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక దాడులకు దిగుతున్నారనీ పేర్కొన్నారు.ప్రశాంతంగా ఉన్న చొప్పదండిని గుండాల చేతుల్లోకి తీసుకెళ్తున్నారు.తనకు భద్రత కల్పించాలని నా పై దాడికి పాల్పడిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, నాయకులు ఆరెపల్లి రాజు, ఈడుగు స్వామి ,గుంటి శంకర్, పిట్టల రమేష్, జంపుక ఆనంద్ ,నల్లగొండ అనిల్ కుమార్ ,ఎడపల్లి బాబులు ఉన్నారు.

## ముద్దసాని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

**- తుమ్మేటి సమ్మి రెడ్డి**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వ ా వి ం డా ల వ ల్లి గ్రామంలో మాజీ మంత్రి, స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. సోమవారం మామిడాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మేటి మాట్లాడుతూ రెండు దశాబ్దాలు పైగా ఈ ప్రాంతంలోని ప్రజలకు అనేక సేవలందించిన ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహం లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ముద్దసాని విగ్రహాన్ని ఏర్పాటు చేసే బాధ్యత తమదేనని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. రాష్ట్రం పరిస్థితి కుక్కలు చింపిన విస్తరే

**- కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఉన్నాయా.... - అభివృద్ధిని చూసి ఆదరించండి...**

**సూర్య బోయిన్ పల్లి**

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్న బీ ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయండి అని. చొప్పదండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏం ఎల్ ఏ సుంకె రవి శంకర్ ఓటర్లను కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డిలతో కలిసి బోయినపల్లి మండలం కొదురుపాక ,నీలోజిపల్లి, వరద వెల్లి గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విధ్వంసం, దగా చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం



పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారుతుందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ లు తెలంగాణ అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నాయనీ కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలనీ అన్నారు. బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉంది.అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉంది.మేనిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వెయ్యండనీ ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందనీ తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో స్థానిక బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని అన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారనీ ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదనీ పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు. గతంలో నెర్రెలుబారిన



నేలలు,బీడు భూములు కనిపించేవి.కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణ భూములు ఈరోజు పచ్చబడ్డాయనీ ఎటు చూసినా పచ్చని పంట పొలాలు దర్శనం ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎఫ్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు, జోగినపల్లి ప్రేమ్ సాగర్ రావు ,ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి ,జెడ్పిటిసి కత్తెర పాక ఉమా కొండయ్య ,ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండయ్య, వైస్ ఎంపీపీ కొనికటి నాగయ్య, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకళ సత్యనారాయణ రెడ్డి, కొ అప్షన్ సభ్యులు మొహమ్మద్ అజ్జు, రైతుబంధు సమితి అధ్యక్షులు లచ్చిరెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ ,తదితర ఉన్నారు.




## ఓట్ల లెక్కింపు కేంద్రం స్ట్రాంగ్ రూం ల పరిశీలన

**సూర్య తంగళ్లపల్లి**



బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శాసనసభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓట్లు లెక్కింపు కేంద్రం స్ట్రాంగ్ రూములను ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ జగదీష్ సొన్ కర్,వ్యయ పరిశీలకులు జి. మణిగండసామి, రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధు సూదన్, DSP ఉదయ్ రెడ్డి ల తో కలిసి పరిశీలించారు.డిసెంబర్ 3న నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టిన పనుల వివరాలను సాధారణ ఎన్నికల పరిశీలకులకు రిటర్నింగ్ అధికారులు వివరించారు.లే అవుట్ మ్యాప్ ను పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపడుతున్న పనులు, వసతులు, సదుపాయాలను పరిశీలించిన పిదప పరిశీలకులు సంతృప్తి వ్యక్తపరిచారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలన్నారు.

## 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా..!! మూడు గంటలు ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీ కావాలా..!!

**సూర్య ఇల్లంతకుంట**



24 గంటలు కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా మూడు గంటలు ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీ కావాలా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటేయండి మీ మట్టి బిడ్డను మీ వెంటే ఉంటాను అని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని రాసపల్లి మల్లన్న పల్లె గ్రామాలలో పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా అనేక సంక్షేమ రకాలను ప్రవేశ పెట్టారని కళ్ళ ముందు కనిపించే అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు తెలంగాణ రాకముందుకు కరెంటు ఎప్పుడు వస్తాదో పోతదో కనీసం రైతు వేసిన ఒక్క పంట పండటం కూడా గ్యారంటీ లేని పరిస్థితి అప్పుడు ఉండనని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని మూడు పంటలు పండే విధంగా 24 గంటల కరెంటును అందిస్తున్న బి ఆర్ఎస్ ప్రభుత్వమని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందిస్తున్న మనీ రైతు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా పథకం ప్రవేశపెట్టామని వృద్ధులకు ఒంటరి మహిళలకు 2016 వికలాంగులకు 4016 ఆసరా పింఛన్లు పేద ఇంటి ఆడబిడ్డ పెండ్లి ఖర్చులకు కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక లక్ష 116 రూపాయలు అందిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు ఇంత అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ మళ్ళీ మూడోసారి ముఖ్యమంత్రి అయితే తెలంగాణ రాష్ట్రం మరి ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు హుజురాబాద్ నియోజకవర్గం మీ మట్టి బిడ్డగా మీవెంటే ఉంటానని ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రికి గిఫ్ట్ ఇవ్వాలని కోరారు ఇప్పుడు ఇస్తున్న మాట ప్రకారం నా భర్త వెంటనే నేనే ఉండి మళ్ళీ మీ కు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని ఒక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కౌశిక్ రెడ్డి భార్య శాలిని రెడ్డి ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ గ్రామ సర్పంచ్ లు భూధ లక్ష్మి మానస మహేందర్ ఎంపీటీసీ ఎక్కే టి సంజీవరెడ్డి బి ఆర్ఎస్ నాయకులు సరి గొమ్ముల వెంకటేష్ భూధ అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అలాగే మండలంలోని మరిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున ప్రపంచ బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాలల పరిరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ శంకరమ్మ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వినయ్ వికృతి లక్షణాలను మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచబడిన బాలుల హక్కులను పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బాల హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాలలకు సమస్యలు వచ్చినప్పుడు 1098కి సమాచారం అందించాలని బాలల హక్కులను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్ విజయ భూ జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శాంతియుత వాతావరణం ఎన్నికలు జరిగేలా చూడాలి

**- ఎస్సై. డి. సుధాకర్**

**సూర్య.ఇల్లంతకుంట**



రానున్న ఎన్నికలను శాంతి యుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై. డి సుధాకర్ అన్నారు.సోమవారం మండలంలోని గాలిపల్లి,నర్సక్క పేట గ్రామాల్లో ఎన్నికల గూర్చి సమావేశాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ సంజీవరావు, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య తిరుపతి శ్రీనివాస్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ఈరోజు జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గత వారం రోజులుగా నిర్వహించినటువంటి అనేక రకాల పోటీలలో పాల్గొన్న విజేతలకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి సుధా సింధు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ శ్రీమతి వడ్లకొండ రజిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కంకణబద్ధులై కదలాలి, కారు గుర్తును గెలిపించాలి.

**- జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి**

**సూర్య కోనరావుపేట**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కదిలి కారు గుర్తును గెలిపించాలని కెసిఆర్ గారినీ మరో సారి మూడోసారి సీఎంగా చేయాలని జడ్పీ చైర్ పర్సన్ అరుణరాఘవ రెడ్డి అన్నారు.సోమవారం కోనరావుపేట మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా యువజన విభాగం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలతో కలసి జడ్పీ చైర్ పర్సన్ అరుణ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓటేయాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంతెన సంతోష్, ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి,మండల యువజన విభాగం అధ్యక్షులు ముష్ణం జీవన్ గౌడ్ ,గంగసాని రమణారెడ్డి, మందాల శ్రీనివాస్, దుర్గం మహేష్, తటకార్ల సుమలత, కాశావేని మహేష్, యూసుఫ్ ,అలువాల నాగరాజు,రాగళ్ల మనోజ్ ,మంతెన వెంకటేష్, సకినాల శరత్, మానుక ఎల్లయ్య,కదిరి మైపాల్ గౌడ్, ఉమ్మడిశెట్టి వేణు,తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీ లక్ష్యంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్, మండేపల్లి, టెక్స్ టైల్స్ పార్క్ ఇందిరమ్మ కాలనీ గ్రామాలలో లో బీఆర్ఎస్ కార్యకర్తలు సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో లో ఉన్న పథకాలను ప్రజలకు తెలుపుతూ గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగల మానస రాజు, ప్యాక్ వైస్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, తంగళ్ళపల్లి సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎంపీటీసీ కోడి అంతయ్య, మండేపల్లి సర్పంచ్ గణప శివ జ్యోతి, గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క రవి, ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ బైరి శ్రీవాణి, ఏఎంసి డైరెక్టర్ బైరి రమేష్, వార్డు మెంబర్లు క్యారం జగత్, రెడ్డి పరశురాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య బోయిన్ పల్లి**




మండలంలోని మల్లాపురం గ్రామం లో అంబేద్కర్ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా ఇల్లందుల వెంకటేశ్వర బాబు, వైస్ ప్రెసిడెంట్ గా జంగిటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జంగిటి సంజీవ్ కుమార్, క్యాషియర్ గా కత్తెరపాక స్వామి, ప్రభాకర్, దప్పుల ప్రెసిడెంట్ గా ఇల్లందుల భూమయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కులస్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సూర్య

మంగళవారం, 21 నవంబర్ 2023

# పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోండి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**



**మంచిర్యాల,నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్:** శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, అంతర్ జిల్లా ఉద్యోగులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న నోడల్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులు, విధులు నిర్వహిస్తున్న ఇతరత్రా అధికారులు, సిబ్బంది, పోలింగ్ రోజున ఓటింగ్ కార్యక్రమాన్ని కవరేజ్ చేయనున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ నెల 21వ తేదీ సాయంత్రంలోగా ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తులు సమర్పించాలని, తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

# పోరాట ఫలితంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు జారీ

**-సిఐటియు దూలం శ్రీనివాస్, బి.మధు**

**మందమర్రి టౌన్, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా చేసిన ఆందోళన, పోరాటాల ఫలితంగానే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని ఎస్ సి కే ఎస్- సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి.మధు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి, రామగుండం 1, 2, 3, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 2018 నుండి పెండింగ్ లో ఉన్న సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలను



సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి గోదావరిఖనిలోని సీఎంపిఎఫ్ కార్యాలయంలో సోమవారం విడుదల చేశారని తెలియజేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాల నుండి రికవరీ అవుతున్న డబ్బులకు వివరాలతో కూడిన సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను నవీకరించి సీఎంపిఎఫ్ గోదావరిఖని కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయని, వాటిని కాంట్రాక్టు కార్మికులకు అందించాలని సీఎం పిఎఫ్ కమిషనర్ అన్ని ఏరియాల సింగరేణి అధికారులను ఆదేశించారని తెలిపారు. పాస్ పుస్తకాలను నవీకరించి విడుదల చేసిన సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిప చౌరి, గోదావరిఖని కార్యాలయ ఇతర అధికారులకు, సిబ్బంది అందరికీ సిఐటియు




తరపున కృతజ్ఞతలు తెలిపారు. సీఎంపీఎఫ్ ట్రస్ట్ మెంబర్ గా సిఐటియు నాయకుడు డిడి రామానందం ధన్బాద్ లోని సీఎం పిఎఫ్ కమిషనర్, గోదావరిఖనిలో ఉన్న సీఎంపీఎఫ్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేశారని, ఈ కృషి ఫలితంగానే నేడు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పీఎఫ్ పాసుపుస్తకాలు విడుదల అయ్యాయని, కార్మికులందరూ కూడా కాంట్రాక్టు కార్మిక సంఘంగా చేసే పోరాటాలను అర్థం చేసుకొని, సమస్యల పైన, వాటి పరిష్కారాల కొరకు నిరంతరం పోరాటాల వైపు రావాలని అప్పుడే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రావలసిన హక్కులు గాని, వేతనాలు గాని వస్తాయని దానికోసం అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు ఐక్య పోరాటాల వైపు రావాలని పిలుపునిచ్చారు.



## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన అధికారులు

**బెల్లంపల్లి నవంబర్ 20 సూర్య మేజన్ న్యూస్:** బెల్లంపల్లి నియోజకవర్గం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ విశ్వజిత్ పట్టణంలోని అన్నీ పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు,అదేవిధంగా ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు చేసినారు. ఆయన వెంట రెవిన్యూ సిబ్బందితో పాటు బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్,టౌన్ ఎస్ ఐ రమేష్ తదితరులు వున్నారు.



## కాసిపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ కి షాక్

**కాసిపేట నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్.** కాసిపేట మండల అధ్యక్షులు పెద్దనపల్లి సర్పంచ్ వేముల కృష్ణ ఆధ్వర్యంలో కాసిపేట ఉప సర్పంచ్ జర్పుల తిరుమల్,మామిడిగూడెం ఉప సర్పంచ్ భాస్కర్,పల్లంగుడా ఉప సర్పంచ్ సతీష్,లంబడితండా ఉప సర్పంచ్ రాజేష్‌లకు గడ్డం వినోద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారెంటీ పథకాలు తప్పకుండా అమలు చేస్తామని ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏం లేదని ప్రతి మండలం నుండి ప్రతి ఒక్క నాయకుడు బీఆర్ఎస్ నీ వీడి కాంగ్రెస్ రావాలని ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పార్వతి మల్లేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనుకుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## పిఎస్ఆర్‌కు మద్దతుగా సహా విద్యార్థుల ర్యాలీ



**మంచిర్యాల ,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్** మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావ్ కు మద్దతుగా మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో సోమవారం మద్దతూగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మా సహ విద్యార్థి స్నేహితుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ తరఫున మంచిర్యాల నియోజకవర్గంలో ఎన్నికల బరిలో నిలుచున్న సందర్భంలో ఆయన విజయానికి కృషి చేస్తూ ,ఈ రోజు ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రేమ్ సాగర్ రావ్ విజయం తథ్యం అని అన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ దగ్గర ప్రారంభమైన ఈ ర్యాలీని పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి టి విజయ్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా ప్రేమ్ సాగర్ రావు నివాసం వద్దకు చేరింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సిరిపురం రాజేష్, పూర్వ విద్యార్థులు మద్దిశెట్టి సూరి,పి అనిల్ కుమార్, చంద్రశేఖర్, బలభద్ర పాత్రుని శంకర్రావు, వి.టి. ప్రసాద్, హేమచందర్,బెంజమిన్ ఫ్రాంక్లిన్, సూర్య ప్రకాష్, యుగంధర్, ఎజాజ్ అహ్మద్, శ్రీరామోజు నాగేందర్, బి.సత్యనారాయణ,మాధవరపు జితేందర్రావు, కలువల జగన్ మోహన్ రావు,షాహిద్, గట్టు స్వామి,బొడ్డు శంకర్,రామస్వామి, కంకణాల ప్రభాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మీ బాధలు తొలగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

**-చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ సతీమణి సరోజ**

**మందమర్రి టౌన్, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.** చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి గెలిపిస్తే మీ బాధలన్నీ తీరుతాయని వివేక్ వెంకట్ స్వామి సతీమణి గడ్డం సరోజ, మంచిర్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు కలిసి స్థానికులతో అన్నారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలోని 20వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ప్రజలను కలిసి వారి బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వారి బాధలు ఆమెకు చెప్పుకుంటూ కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇక పేదల కష్టాలు అన్ని తీరుతాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రతి పేదవాని కష్టం తీరుతుందని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే అయినా బాల్క సుమన్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కేవలం ఒక రెండు జతల బట్టలతో వచ్చిన సుమన్ నేడు వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్నాడని పేర్కొన్నారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ బొగ్గును రవాణా చేస్తూ ఈ ప్రాంతంలోని వనరులను ధ్వంసం చేస్తూ వేలాది కోట్లు సంపాదిస్తున్నాడని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే వీధుల్లో లైట్లు పెట్టడం కాదని ప్రజల జీవితాల్లో మార్పు రావాలని అప్పుడే నిజమైన అభివృద్ధి అని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ హామీలను తక్షణమే అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే హామీలు అన్ని అందుతాయని ఏలాంటి సందేహం లేదని సూచించారు. రాష్ట్రంలో కేసీఆర్, చెన్నూరులో సుమన్ వీరిద్దరూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి వివేక్ వెంకటస్వామిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి ఓదెలు,సుదర్శన్, ఉపేందర్ గౌడ్, వీరస్వామి, రాజయ్య, రాజు గౌడ్,లక్ష్మి, చంద్రకళ, రమాదేవి, ఉదయ్, శ్రీనివాస్, శ్రీనివాస్, నరసింహ, సాయి, ప్రకాష్ రావు, శ్రీనివాస్,రాకేష్,సాయి కృష్ణ,కళ్యాణ్,రాజకుమార్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.